## ప్రశాంతి జిల్లా సమాఖ్య - అనంతపురం.

## షార్టు టెండరు నోటీసు - డేటా ఎంట్రీ కొరకు

అనంతపురం జిల్లాలో గల "హౌస్‌హెూల్డ్" సర్వే వివరములను సుమారుగా 25లక్షల రికార్డ్సు, ఆఫ్‌లైన్ డేటాఎంట్రీ, మరియు ఆన్‌లైన్ అప్‌లోడింగ్ చేయుటకు ఒక రికార్డుకు అగు ఖరీదు తెలియజేయుటకు గాను ఈ రంగంలో అనుభవం ఉన్న వారి నుండి సీల్డ్ టెండరులు కోరబడుచున్నవి. వీటికి సంబంధించిన టెండరు ఫారములు తేది.19.07.2010 నుండి తేది.24.07.2010 మధ్యాహ్నము 12.00గం॥ల వరకు ప్రశాంతి జిల్లా సమాఖ్య, బుడ్డప్పనగర్, అనంతపురం కార్యాలయము వారి నుండి రు.300/- డిమాండ్ డ్రాఫ్టు, " ప్రశాంతి జిల్లా సమాఖ్య, అనంతపురం " పేరిట జాతీయ బ్యాంకులలో (డిమాండ్ డ్రాఫ్ట్ మాత్రమే) చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు ఫారములను తేది.24.07.2010 మధ్యాహ్నము 1.00గం॥ వరకు స్వీకరించబడును. అదే రోజున అనగా 24.07.2010 తేదిన సాయంత్రము 5.00గం॥లకు అధ్యక్షుల వారి సమక్షమున సీల్డ్ కవరులు తెరవబడును.

సం/-
అధ్యక్షులు,
ప్రశాంతి జిల్లా సమాఖ్య,
అనంతపురం.

# షార్టు టెండరు షెడ్యూల్ ఫారం

టెండరు దాఖలు చేసిన సంస్థ పేరు ః

చిరునామా ః

ఫోన్ నెం. & సెల్ నెంః

ధరవత్తు సొమ్ము వివరములు

మొత్తం రు.ః

డిడి నెం. ః

బ్యాంకు పేరు ః

అనంతపురం జిల్లా ప్రశాంతి మహిళా సమాఖ్య సంఘము వారిచే నిర్వహింపబడుచున్న "హౌస్ హోల్డ్ సర్వే" వివరములు సుమారుగా 25లక్షల రికార్డ్సు (ఒక్కొక్క రికార్డు సుమారుగా 300ల నుండి 330 క్యారక్టర్స్) ఆఫ్‌లైన్ డాటా ఎంట్రీ మరియు పూర్తి అయిన డేటాను ఆన్‌లైన్ అప్ లోడింగ్ చేయుటకు ఒక్కొక్క రికార్డునకు అగు ఖరీదును తెలియజేయుటకు సీల్డ్ టెండర్ సమర్పించవలసినదిగా కోరడమైనది.

1. హౌస్ హోల్డ్ సర్వే వివరములు.
2. గ్రామ పంచాయతీ ప్రొఫైల్ వివరములు.
3. వాలంటీర్ టీచర్స్ వివరములు.
4. మండలం మరియు గ్రామ కో-ఆర్డినేటర్లు వివరములు.
5. మండలం మరియు గ్రామ లోక్ శిక్ష సమితిల కమిటీ మెంబర్లు వివరములు.

| |
|---|
| 1. ఒక్కొక్క రికార్డునకు అగు ఖరీదు రు. |
| 2. 25 లక్షల రికార్డ్సునకు అగు ఖరీదు రు. |

<u>షరతులు ః</u>

1. పైన తెలిపిన వివరములు ఆఫ్‌లైన్ డాటా ఎంట్రీ మరియు పూర్తి అయిన డాటాను ఆన్‌లైన్ అప్‌లోడింగ్ చేయుటకు సుమారుగా మొత్తం టెండరునకు 5% (ఐదు శాతం) దరావత్తు సొమ్ము (ఇ.యం.డి) డి.డి. ద్వారా (జాతీయ బాంకులలో అనంతపురంలో చెల్లించునట్లుగా) చెల్లించవలయును. సదరు డిడి, "ప్రశాంతి జిల్లా సమాఖ్య, అనంతపురం" వారి పేరున తీసి టెండరు ఫారమునకు జతచేయవలెను.
2. మీకు అప్పగించిన డాటా సదరు వివరములను ఆఫ్‌లైన్ మరియు ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పనిని, అప్పగించిన దినము నుండి 10రోజులలో పూర్తి చేయని యెడల, 11వ రోజు నుండి, ఆలస్యమైన ఒక్కొక్క దినమునకు 0.5శాతము పెనాలిటీ విధించబడును. (ఆలస్య రుసుము)
3. ఈ టెండరులను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు లేదా పాక్షికముగా రద్దు చేయుటకు ఈ క్రింద సంతకము దారునకు అధికారము కలదు.
4. సదరు బిల్లు మొత్తం చెల్లించునపుడు, ఇన్‌కంటాక్స్ యాక్ట్ ప్రకారము 2.2% ఇన్‌కంటాక్సు క్రింద మినహాయించుకొని మిగిలిన మొత్తము చెల్లించబడును. మినహాయించబడిన 2.2% పైకము ఇన్‌కంటాక్స్ వారికి చెల్లించిన రశీదు జారీ చేయబడును.
5. ఆన్‌లైన్, అప్‌లోడింగ్ పూర్తి అయిన తరువాత, 5 సిడిలలో డాటా కాపీ చేసి తీసి ఈ క్రింద సంతకము దారునకు అప్పగించవలయును.
6. ఆఫ్‌లైన్ అయిన 'డేటా' ఎంట్రి ఆన్‌లైన్ అప్‌లోడింద్ బాధ్యత సదరు టెండరు దారునిది. కావున ఆన్‌లైన్ అప్‌లోడింగ్ అయిన తరువాతనే వాలిడ్ డేటా బిల్లు చెల్లించబడును.
7. ఈ టెండర్ షెడ్యూల్ ఫారము సమర్పించు ముందర ఆఫ్‌లైన్ డేటా ఎంట్రీ మరియు ఆన్‌లైన్ అప్‌లోడింగ్ చేయు విధానమునకు ముందుగానే పై ఆఫీసు నందు పరిశీలించుకొని టెండరు దాఖలు చేయవలయును.
8. టెండరు దాఖలు చేయువారు వారికి గల అనుభవం, సామర్థ్యం, వసతులు మరియు సిబ్బంది గురించి వివరములు టెండరు షెడ్యూలు ఫారంకు జతచేయవలెను.

పై షరతులు 1 నుండి 8 వరకు ఉన్నవన్నియు నేను / మా సంస్థ అంగీకరించుచున్నాము.

టెండరు దారుని సంతకం

పేరు ః

హోదా ః